హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము . . . . . . . 1
2. ఐగుప్తులో యోసేపు కుటుంబము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము

యోసేపు జీవితచరిత్ర ఆదికాండము చివరి పదమూడు అధ్యాయాలలో వ్రాయబడింది. దాదాపు 90 సంవత్సరముల కాలాన్ని ఆ అధ్యాయాలు వివరిస్తాయి. యోసేపు జీవితాన్ని వివరించడానికి ముందుగా ఆ అధ్యాయాలు మనము జాగ్రత్తగా చదవాలి. యోసేపు జీవితంలో ప్రతి పరిస్థితిలో దేవునిసహాయము మనము చూడగలము. కరవు సమయములో యోసేపు తన కుటుంబాన్ని రక్షించగలిగాడు. యోసేపు క్రీస్తుకు గుర్తుగా ఉన్నాడు. యోసేపు తండ్రిచేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రినుండి దూరం చేయబడ్డాడు. తనను ద్వేషించే వారిచేత ఎన్నోహింసలుపొంది చెరసాలలో వేయబడి చనిపోయేస్థితికి వచ్చినా దేవుని యందలి విశ్వాసాన్ని వదిలిపెట్టలేదు. మరణమును తప్పించుకుని తిరిగి చెరసాల నుండి బయటకు వచ్చాడు. ఐగుప్తుదేశములో ఎంతో గొప్ప స్థానంలో ఉంచబడ్డాడు. ఐగుప్తులో తనకు కలిగిన అధికారాన్ని బట్టి తన కుటుంబపువారు కరవుచేత మరణించకుండా కాపాడాడు. వారికి అందరికీ ఎన్నో బహుమానాలు కూడా ఇచ్చాడు.

ప్రభువైన యేసు కూడా తన తండ్రియైన దేవుని చేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రికి దూరమయ్యాడు. దుష్టుల చేత ఎన్నెన్నో శ్రమలను పొంది సిలువ వేయబడి తిరిగి లేచి పరలోకమునకు ఎక్కిపోయాడు. యేసు పరలోకమునందు ఆసీనుడై నిత్యమరణము నుండి పురుషులను ,స్త్రీలను, బాలురను, బాలికలను తప్పిస్తూ తన ఆశీర్వాదాలను అందరికి అనుగ్రహిస్తున్నాడు.

యోసేపు జీవితం ఎంతో ఆసక్తిగా, ప్రేరేపించేదిగా ఉంటుంది. యోసేపు ఎదుర్కొన్న పరిస్థితులన్నింటిలో కూడా దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు అనే విషయం పిల్లలకు పదేపదే గుర్తు చేయాలి. ప్రభువు మనందరి జీవితాలలో జరిగే విషయాలలో తోడుగా ఉంటూ, అన్నింటిని మన మంచికొరకు తన మహిమకొరకు జరిగిస్తాడు.

ఇశ్రాయేలీయులు 430 సంవత్సరములు ఐగుప్తు దేశములో బానిసలుగా జీవించారు. నిర్గమకాండములో మోషేను గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయుల పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికను అబ్రాహాముతో నిబంధన చేసినప్పటి నుండి మనము గుర్తించవచ్చు. యోసేపు జీవితం చరిత్రలో ఒక భాగం. దేవుడు వాగ్దానములు నెరవేర్చేవాడు అనే విషయాన్ని కూడా మనము ఈ పాఠాల ద్వారా నేర్చుకొనవచ్చు.

ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి తిరిగి కనానుదేశమును రప్పించుటకు దేవుడు మోషేను నాయకుడిగా ఎన్నుకున్నాడు. ఈ విషయాన్ని దేవుడు ముందుగానే అబ్రాహామునకు వాగ్దానం చేశాడు( ఆది. 17: 7,8). మోషే కూడా రక్షకునిగా,యాజకునిగా, నాయకునిగా ఉండి క్రీస్తుకు మాదిరియై ఉన్నాడు. చిన్న బిడ్డ గా ఉన్నప్పుడు క్రీస్తువలె మోషే కూడా మరణము నుండి తప్పించబడ్డాడు.

# అధ్యాయము 2:   ఐగుప్తులో యోసేపు కుటుంబము

**ఆదికాండము 45-47:12**

**ఉద్దేశము/ లక్ష్యము**: దేవుడు తన ప్రజల పట్ల ఖచ్చితమైన ప్రణాళిక కలిగి యుంటాడు అని బోధించుట.

**ముఖ్యాంశము**: ఎంతో ఆశ్చర్యం కలిగించే వార్తలు మీరు ఎప్పుడైనా విన్నారా? మీ తాతయ్య చనిపోయాడు అని లేదా మీ కుక్కకు బాగాలేదు అని ఇలా ఎన్నో. ఇటువంటి వార్తలు మనలను ఎంతో బాధిస్తాయి, కానీ కొన్ని వార్తలు సంతోషాన్ని కలిగిస్తాయి. మీకు మంచి స్కూల్ లో సీట్ వచ్చిందని, లేదా మీరు సెలవులలో విదేశాలకు వెళ్తున్నారని ఇలా ఏమైనా కావచ్చు. యోసేపు సహోదరులు ఇలాగే ఒక వార్త తెలిసి ఎంతో ఆశ్చర్యపోయారు. ఆ వార్త ఏమిటో మీకు గుర్తుందా? యోసేపు ఇంకా బ్రతికే ఉన్నాడు!

**గతవారము**: 20 సంవత్సరముల క్రిందట తనకు చేసిన కీడును గూర్చి తన సహోదరులు పశ్చాత్తాప పడుతున్నారు అనే విషయం యోసేపు ఎలా గ్రహించగలిగాడు? యోసేపు తన సహోదరులకు తనను తాను తెలియపరచుకున్నాడు. వారికి అది ఎంత ఆశ్చర్యమైన విషయం. అతడు నిజముగా యోసేపు అని వారు తెలుసుకున్నారు.

యోసేపు మరణించి ఉంటాడు అని వారు అనుకుని ఉండవచ్చు. యోసేపు ఐగుప్తులో అంత గొప్ప స్థానములో ఉంటాడు అని వారు ఊహించలేదు. యోసేపు వారికి ఏమి చేశాడు? వారు ఎంతగానో భయపడ్డారు కాని యోసేపు వారిని క్షమించి చేరదీశాడు. వారు తన విషయంలో క్రూరంగా ప్రవర్తించినప్పటికిని, దేవుడు ఒక ప్రణాళికతో తనను ఐగుప్తులో ఉంచాడు అని వారికి చెప్పాడు. కరువు నిండిన ఏడు సంవత్సరములు వారిని యోసేపు చూసుకొనబోతున్నాడు.

సమస్తము దేవుడు తన ఆధీనములో ఉంచుకున్నాడు. ఎంత అద్భుతమైన విషయం! యోసేపు తన సహోదరుల విషయములో పగ తీర్చుకొని కఠినంగా ఉండాలి అని అనుకోలేదు. వారు మారారు అనే విషయం తెలిసిన వెంటనే యోసేపు వారిని సంతోషంగా క్షమించగలిగాడు.

**యోసేపు తన తండ్రి కొరకు సహోదరులను పంపుట**:

తన సహోదరులను కలుసుకున్నందుకు యోసేపు ఎంతో సంతోషించాడు. సంతోషముతో ఏడుస్తూ వారిని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. యోసేపుకు ఎవరిని చూడాలి అని ఆశ కలిగిందో తెలుసా! తన తండ్రిని చూడాలని ఆశ పడ్డాడు. తన సహోదరులను తండ్రి దగ్గరకు వెళ్లి తాను బ్రతికి ఉన్నానని, ఐగుప్తు దేశమంతటిపై అధికారిగా ఉన్నాను అని తెలియజేయ మన్నాడు. తన తండ్రితో - "అక్కడ ఉండవద్దు నా యొద్దకు రమ్ము మనము కలిసి నివసింపవచ్చు" అని చెప్పమని సహోదరులను కోరాడు.

జరిగిన విషయాలు తెలిసికొనిన ఫరో యోసేపు తన వారితో కలుసుకొనుట చూచి ఎంతో సంతోషించాడు. అప్పుడు ఫరో యోసేపుతో - "నీవు నీ సహోదరులను చూచి మీరీలాగు చేయుడి. మీరు కనాను దేశమునకు వెళ్లి మీ తండ్రిని మీ ఇంటి వారిని వెంటబెట్టుకుని నా యొద్దకు రండి. ఐగుప్తు దేశమందలి మంచి వస్తువులను మీ కిచ్చెదను. ఈ దేశము యొక్క సారమును మీరు అనుభవించెదరు" అని చెప్పమన్నాడు. యోసేపు ఫరో చెప్పిన విధముగా వారికి బండ్లను, మార్గమునకు ఆహారమును రెండేసి దుస్తుల బట్టలను ఇచ్చాడు. బెన్యామీనుకు ఐదు జతల దుస్తులను ఒక వెండిగిన్నెను కానుకగా ఇచ్చాడు. యోసేపు తన తండ్రి కొరకు ఐగుప్తులో నున్న మంచి వస్తువులను మోయుచున్న పది గాడిదలను

తండ్రి నిమిత్తము ఆహారమును ఇతర ధాన్యమును తినుబండారాలను మోయుచున్న పది ఆడు గాడిదలను పంపాడు. త్వరగా వెళ్ళి తన తండ్రిని తీసుకొని వచ్చునట్లు సహోదరులను పంపించాడు.

వారు ప్రయాణములో ఏమి మాట్లాడుకొని ఉండవచ్చు? యోసేపును కలవడం వారికి ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. తమ తండ్రికి యోసేపు గురించి చెప్తే ఏ విధంగా స్పందిస్తాడు? తాము యోసేపుకు చేసిన హాని గురించి ఇప్పుడు తండ్రికి చెప్పవలసిన పరిస్థితులు కలిగాయి. అది వారికి ఎంతో బాధను, భయాన్ని కలిగించింది. వారు చేసినది క్షమించమని అడుగగలిగిన చిన్న పొరపాటు ఏమీకాదు.

**యాకోబుకు యోసేపును గూర్చిన వివరాలు తెలియుట:**

వారు తమ తండ్రి దగ్గరకు చేరుకున్నారు. కుమారులందరు క్షేమంగా తిరిగి రావడం చూచిన యాకోబు ఎంతో సంతోషించి ఉంటాడు. వారు తమ తండ్రికి యోసేపును గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. వారు యాకోబుతో - " యోసేపు ఇంకా బ్రతికి ఉండి ఐగుప్తు దేశమంతటిని ఏలుతున్నాడు" అని చెప్పారు. యోసేపు చనిపోయాడు అనే నమ్మకంతో యాకోబు ఉన్నాడు కనుక వారి మాటలు విని ఎంతో ఆశ్చర్యపోయాడు. యోసేపు జీవించి ఉన్నాడు అన్న విషయం అతనికి నిజము అనిపించలేదు. అప్పుడు వారు యోసేపు తమతో చెప్పిన మాటలన్నిటిని యాకోబుతో చెప్పారు. తాము యోసేపుకు చేసిన కీడు గురించి కూడా వారు తమ తండ్రికి చెప్పి ఉండవచ్చు. తాము చేసిన పొరపాటుకు పశ్చాత్తాప పడుతున్నట్లుగా కూడా వారు చెప్పి ఉండవచ్చు. తనను ఎక్కించుకుని పోవుటకు యోసేపు పంపిన బండ్లు చూచిన తరువాత యాకోబు వారి మాటలు నమ్మాడు. అప్పుడు యాకోబు - "ఇంతే చాలును. నా కుమారుడైన యోసేపు ఇంకా బ్రతికి యున్నాడు. నేను చావక మునుపు వెళ్లి అతని చూచెదను" అని చెప్పాడు.

**యోసేపు, యాకోబు కలుసుకొనుట:**

యాకోబు తనకు ఎంతో ప్రియమైన కుమారుని చూడబోతున్నాడు. వారు ఐగుప్తు దేశము సమీపమునకు రాగానే యూదా వారికి ముందుగా వెళ్ళి యోసేపుతో యాకోబు వస్తున్న విషయాన్ని తెలిపాడు. అప్పుడు యోసేపు తన రథమును సిద్ధము చేయించి తన తండ్రిని కలిసి కొనుటకు వెళ్ళాడు. తండ్రి దగ్గరకు రాగానే యోసేపు అతని మెడ మీద పడి ముద్దు పెట్టుకుని ఎంతో ఏడ్చాడు. వారిరువురూ సంతోషంతో ఏడవసాగారు. 20 సంవత్సరముల తరువాత వారు తిరిగి కలుసుకున్నారు. మీరు ఎప్పుడైనా సంతోషంతో ఏడ్చారా? తాము తిరిగి కలుసుకునేలా చేసినందుకు వారిద్దరూ ఎంతగానో దేవునికి కృతజ్ఞతలు చెల్లించి ఉంటారు. అప్పుడు యాకోబు యోసేపుతో - " నీవింక బ్రతికి ఉన్నావు. నీ ముఖము చూచితిని గనుక నేనికను చని పోవుదును" అని చెప్పాడు. వారి సంతోషము చూచి యోసేపు సహోదరులు ఎంతగానో చింతించి ఉండవచ్చు. యోసేపుకు తాము చేసిన కీడు గుర్తు చేసుకుని తిరిగి పశ్చాత్తాప పడి ఉండవచ్చు. యోసేపు దేవుని విశ్వసించాడు గనుక దేవుడు యోసేపును అద్భుతంగా వాడుకున్నాడు.

**యాకోబు కుటుంబము ఐగుప్తులో స్థిరపడుట**: యోసేపు తండ్రి, మిగిలిన కుటుంబము కలసి 70 మంది ఐగుప్తుకు వచ్చారు. తరువాత వారందరూ ఐగుప్తులోని గోషెను అనే ప్రాంతానికి వెళ్లారు. అది ఎంతో మంచి ప్రదేశం. అక్కడ వారు తమ వస్తువులు దించుకొని నివసించసాగారు. యోసేపు తన తండ్రికి, తన సహోదరులు, తన తండ్రి కుటుంబపు వారందరికి ఆహారము ఇచ్చి సంరక్షించాడు.

యాకోబు ఐగుప్తు చేరిన తరువాత ఇంక 17 సంవత్సరాలు జీవించాడు. యాకోబు, యోసేపు 17 సంవత్సరాలు కలిసి దగ్గరగా ఉన్నారు. యాకోబు 147 సంవత్సరముల వయస్సులో మరణించాడు. యాకోబు మరణించినప్పుడు యోసేపు అతని సహోదరులు ఎంతగానో దుఃఖించారు. తమ తండ్రిని పాతిపెట్టుటకు వారందరు కనాను దేశం వెళ్లారు. యోసేపు సహోదరులు యాకోబు మరణించుట చూచి యోసేపు తమ మీద పగతో అతనికి చేసిన కీడు చొప్పున తమకు కూడా చేస్తాడు అని భయపడ్డారు. యోసేపు తిరిగి వారితో - "భయపడకుడి నేను దేవుని స్థానమందున్నానా. మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరి, కాని నేటి దినమున జరుగుచున్నట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను. నేను మిమ్మును, మీ పిల్లలను పోషించెదను" అని వారితో చెప్పాడు. యోసేపు తన జీవితమంతా దేవుని పై విశ్వాసముంచినవాడు. తండ్రి మరణించినప్పటికి తన సహోదరులపై పగ తీర్చుకోవాలి అనే ఆలోచన యోసేపు కు రాలేదు.

**యోసేపు మరణించుట:**

యోసేపు నూట పది సంవత్సరముల వయస్సులో మరణించాడు. తన జీవితములో ప్రతి పరిస్థితులలో తోడుగా ఉన్న దేవునిపై యోసేపు విశ్వాసముంచాడు. మరణించుటకు ముందు యోసేపు తన సహోదరులతో - "నేను చనిపోవుచున్నాను దేవుడు

నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును. అప్పుడు మీరు నా ఎముకలను ఇక్కడ నుండి తీసుకొని పోవలెను అని వారి చేత ప్రమాణము చేయించుకున్నాడు ( హెబ్రీ 11:22).

**సందేశము**: యోసేపు జీవితము మొదట అంతా ఎన్నో కష్టాలతో గడిచిపోయింది. అతని సహోదరులు కపటముతో

యోసేపును 20 వెండి నాణెములకు అమ్మివేసి తండ్రికి దూరం చేశారు. యోసేపు బానిసగా ఐగుప్తులోనికి తీసుకొని పోబడ్డాడు. పోతీఫరు భార్య మాట విని ప్రభువుకు వ్యతిరేకముగా పాపము చేయనందువలన యోసేపు ఎన్నో సంవత్సరాలు చెరసాలలో ఉండవలసి వచ్చింది. కానీ ఈ పరిస్థితులన్నింటిలో కూడా ప్రభువు యోసేపుతో ఉన్నాడు అని మనము చూశాము. ప్రభువు యోసేపుకు ఎన్నో విషయాలు నేర్పించాడు. దేవుడు యోసేపు పట్ల ఒక ఖచ్చితమైన ప్రణాళిక కలిగి తగిన సమయములో ఐగుప్తు దేశమంతటిపై అధికారిగా హెచ్చించాడు. యోసేపు సహోదరులు ఆహారము కొరకు వచ్చినప్పుడు అతనికి సాష్టాంగ నమస్కారం చేశారు. దేవుడు యోసేపుకు చిన్న వయస్సులో చూపిన కలలు నెరవేరాయి. యోసేపు తన తండ్రిని కలిసికొని ఎంతో సంతోషించినట్లు చూశాము . తన తండ్రి కుటుంబపు వారందరు కలిసి ఐగుప్తులో నివసించసాగారు. కరవు సమయంలో తన కుటుంబపు వారందరిని కాపాడు కొనునట్లు ప్రభువు ముందుగా తనను ఐగుప్తుకు పంపి,వారిపై అధికారిగా నియమించాడు అని యోసేపు గ్రహించాడు. కరవు సమయములో తన కుటుంబపు వారెవ్వరు మరణించకుండా యోసేపును దేవుడు నియమించాడు. యాకోబు సంతతివారు అభివృద్ధి పొంది విస్తరించినట్లు దేవుడు తన ప్రణాళికను యోసేపు ద్వారా నెరవేర్చాడు( కీర్తనలు 105:16-24).

**అన్వయింపు**: ప్రతి క్రైస్తవుని జీవితము పట్ల దేవుడు ఒక ప్రత్యేకమైన ప్రణాళికను కలిగి ఉంటాడు. క్రైస్తవులు తమకు జీవితములో ఎదురైన కష్టాలను కూడా ప్రభువు ఏ రీతిగా మేలు కలుగునట్లు మార్చివేసింది గుర్తు చేసుకుంటారు. నీవు క్రైస్తవుడ వైతే దేవుడు నిన్ను కాపాడుతున్నాడు అనే విషయం మరిచి పోకూడదు. ఎంతో కష్టమైన పరిస్థితులు మీకు కలుగవచ్చు, మీకు అనుకోని ఆపద ఎదురుకావచ్చు, స్కూల్ లో స్నేహితులు లేకపోవచ్చు, అనారోగ్యం కలుగవచ్చు, దానిద్వారా ఎంతో దుఃఖానికి గురికావచ్చు. మీరు ప్రభువును విశ్వసించి నట్లయితే అయన మీ బాధను పూర్తిగా అర్థం చేసుకొనగలడు. వాటిని గురించి దుఃఖించకుండా ప్రభువుకు ప్రార్థించండి. చెరసాలలో ఉన్న యోసేపును గురించి ఆలోచించండి. ఎంతో కష్టంగా ఉన్నా ప్రభువు నందు విశ్వాసముంచి సహనముతో ఉన్నాడు. మీరు కూడా ప్రభువైన యేసును రక్షకునిగా అంగీకరిస్తే మీ కష్టాలలో కూడా ప్రభువు మీతో ఉంటాడు. అలాంటి కష్టాలు మీకు ఎందుకు కలిగాయో అర్థం చేసుకోవడానికి సహాయము చేస్తాడు. మీరు ప్రభువును ప్రేమించి విశ్వాసముంచిన యెడల మీ జీవితం పట్ల ఆయన ప్రణాళికను అర్థం చేసుకుంటారు.

**కంఠతవాక్యము**: దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి ( రోమా 8: 28).


# ఐగుప్తులో యోసేపు కుటుంబం




చాలా సంవత్సరాల ఎడబాటు తరువాత తన తండ్రిని చూసిన యోసేపు చాలా సంతోషించాడు. ఆది 46

# ఐగుప్తులో యోసేపు కుటుంబం

**చాలా సంవత్సరాల ఎడబాటు తరువాత తన తండ్రిని చూసిన యోసేపు చాలా సంతోషించాడు. ఆది 46**



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| య | హు | ధ | ఆ | ఏ | ఆ | ర్దు | ఏ | ఎ | ఫ్రా | యి | ము | ఋ | భ | భి |
| సి | షీ | క | య | ఓ | నా | ను | ధ | ధ | బే | ఆ | షా | వూ | లు | ధ |
| ఫ్యో | ము | నా | ము | యా | ఛ | పె | ఛ | ర | కె | య | బె | ల | ఋ | ఘ |
| ను | ఘ | ను | ప్పీ | మీ | ప | రె | ఆ | ఇ | రు | గె | రా | ఏ | ధ | ఏ |
| రూ | బే | ను | ము | ను | త | సు | య | ష్షీ | తో | ర | ఋ | ఏ | ఆ | ఛ |
| ఘూ | నీ | ఘ | ప | హా | మూ | లు | భి | ఏ | లా | అ | ష్టే | లు | ర | ఆ |
| భ | ర | కు | మా | రు | లు | ధ | ఋ | లో | బె | రీ | యా | ప | ఘ | ఏ |
| ప | ద్ద | న | రా | ము | యా | కో | బు | ను | భ | భ | త | ఏ | శ | ఏ |
| ఏ | త | యె | మూ | యే | లు | ఘ | ర | శ | షి | మ్రో | ను | భ | త | ఆ |
| మ | ల్కీ | యే | లు | య | హె | స్రో | ను | ఓ | హ | దు | ఘ | యూ | దా | ర |
| వం | ఆ | యె | గె | షి | మ్యో | ను | శ | హు | ప్పీ | ము | హ | భ | ర | ఛ |
| శ | షే | హ | ర్షో | ప | భ | లా | య | హె | బె | రు | నో | ఆ | య | త |
| స్థు | రు | సే | ను | శ | ఏ | బా | దా | శ | క | ఏ | కు | ఆ | త | య |
| లు | య | లు | ఏ | భ | త | ను | ను | ర | ర్మీ | భ | శ | ఘ | ఆ | భి |
| ప | ధ | భి | త | ఋ | ధ | ప | ఋ | ఏ | భ | త | ధ | ఋ | ఋ | ప |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. యాకోబు
2. గెరా
3. యామీను
4. యెమూయేలు
5. షిమ్రోను
6. బేకెరు
7. పెరెసు
8. ఓహదు
9. హామూలు
10. మల్కీయేలు
11. ముప్పీము
12. హుషీము
13. సిఫ్యోను
14. ఎఫ్రాయిము
15. ఇష్వీ
16. షావూలు
17. హనోకు
18. కుమారులు
19. షిమ్యోను
20. వంశస్థులు
21. హెబెరు
22. యూదా
23. ఘూనీ
24. కర్మీ
25. హెస్రోను
26. హుప్పీము
27. అష్బేలు
28. బెల
29. ఆషేరు
30. పద్దనరాము
31. బెరీయా
32. లాబాను
33. కనాను
34. ఓనాను
35. యెహసేలు
36. రూబేను
37. తోలా
38. ఏలోను
39. ఆర్దు
40. దాను
41. గెర్షోను